# ఘనంగా సేవాలాల్ జయంతి



**జన్నారం, ఫిబ్రవరి 15(వుదయం )**

జన్నారం మండలంలోని బంగారు తండా గ్రామంలో బంజారా ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతిని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.జయంతి సందర్భంగా గ్రామస్తులు సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్య క్రమంలో భుక్యా నిర్మల రవీందర్, ఉప సర్పంచ్ జగదీష్ నాయక్,కారోబార్ అజ్మీర గోవింద్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ బోడరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోదావరిలో భక్తి స్నానాలు



**ఖానాపూర్, ఫిబ్రవరి 15 (వుదయం)**

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం,కడెం,దస్తురాబాద్,పెంబి, ఉట్నూర్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం రోజున మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సమీప గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు.భక్తులు ఉదయాన్నే గోదావరి తీరాలకు చేరుకొని స్నానాలు చేసి సమీప ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ముఖ్యంగా శివాలయాలకు వెళ్లి భక్తులు శివలింగానికి అర్చన, అభిషేకములు చేసి ఉపవాస దీక్షలు ప్రారంభించారు. శివరాత్రి పర్వదినాన ఉపవాసం ఉండడంతో శివుని అనుగ్రహం లభిస్తుందని భక్తుల నమ్మకం.

జన్నారం మండలంలోని బాదంపల్లి గోదావరి నది తీరాన ఆ గ్రామానికి చెందిన భవాని యూత్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా పండ్లు, పాలు పంపిణీ చేశారు. భక్తులు గోదావరి నది తీరంలో పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించడంతో ఆయా గ్రామాలలో శివ నామ స్మరణ మారు మ్రోగడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఏ ఐ ఎఫ్ బి కార్పొరేటర్ లకు విప్ జారీ

# పార్టీని ధిక్కరిస్తే చర్యలు

- ఏ ఐ ఎఫ్ బి కార్పొరేటర్ ను బిజెపిలో చేర్పించుకోవడం సిగ్గుచేటు
- ఏ ఐ ఎఫ్ బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి



విపుల సాయి జ్యోతి 15డివిజన్



27 డివిజన్ బోట్ల శ్యామల

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి)**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ విపుల సాయి జ్యోతి, 27వ కార్పొరేటర్ బోట్ల శ్యామల లకుఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ విప్ జారీ చేయడం జరిగిందని..ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి అన్నారు.ఆదివారం రోజు కరీంనగర్ కార్యాలయంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోజి రెడ్డి మాట్లాడుతూ ఏఐఎఫ్బి పార్టీ బి ఫాం పైన గెలిచిన ఇద్దరు కార్పొరేటర్ లో ఒకల్ని 15 డివిజన్ కార్పొరేటర్ సాయి జ్యోతిని కేంద్ర మంత్రి బండి బిజెపిలో చేర్చుకోవడం సిగ్గుచేటు అని అన్నారు..ఒక కమ్యూనిస్టు పార్టీలో గెలిచిన అభ్యర్థులను బిజెపి పార్టీలో చేర్చుకోవడానికి బండి సంజయ్ కి సిగ్గుండాలి అని, మేయర్ స్థానం కోసం బిజెపి వాళ్లు నీచమైన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బిజెపికి మేయర్ ఎన్నుకోవడానికి పూర్తిస్థాయిలో కార్పొరేటర్లు లేరని కావున ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మరియు ఇతర పార్టీల నుంచి గెలిచిన వారిని కిడ్నాప్ చేసి పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందని.ఇప్పటివరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్పొరేషన్ లో ఎవరికి మద్దతు ఇవ్వాలో అధికారికంగా ప్రకటించలేదని మా పార్టీ బీఫామ్ పైన గెలిచి ఇతర పార్టీలకు వెళితే నాయపనమైన ఏమైనా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్లకు విప్ జారీ చేయడం జరిగిందని సోమవారం ఉదయం 10 గంటల వరకు ఆలిండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ కేంద్ర రాష్ట్ర కమిటీలు ఎవరికి మద్దతు ఇవ్వాలో స్పష్టత వస్తుందని బిజెపికి మద్దతు ఇచ్చే పరిస్థితి లేదని మత రాజకీయాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి వాళ్లు చేస్తున్నారని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బీఫామ్ పైన గెలిచిన కార్పొరేటర్ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బిజెపి పార్టీ గుర్తిస్తుందని ఏ పార్టీలో గెలిచారో కూడా తెలుసుకోకుండా ఇతర పార్టీలో గెలిచిన వారికి బిజెపి కండువలు వేస్తున్నారని అన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కమిటీ కరీంనగర్లో కార్పొరేషన్ లో గెలిచిన 15 డివిజన్ కార్పొరేటర్ సాయి జ్యోతి 27 డివిజన్ కార్పొరేటర్ శ్యామలకు విప్ జారీ చేయడం జరిగిందని పార్టీని ధిక్కరిస్తే పార్టీ పరంగా చర్యలు తప్పవని అన్నారు. మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోమటి రెడ్డి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ నగర అధ్యక్షుడు సత్య రావు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామ వికాసమే లక్ష్యం

## సమస్యల పరిష్కారానికి వంగ రాజేశ్వర్ రెడ్డి భరోసా!

**సిద్దిపేట ,వుదయం,**





నంగునూరు మండలం సంతోష్ నగర్ గ్రామ సర్పంచ్ బానోత్ సరోజన కిషన్ నాయక్ ఆహ్వానం మేరకు వంగ రాజేశ్వర్ రెడ్డి వారి నివాసాన్ని మర్యాద పూర్వకంగా సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ సరోజన కిషన్ నాయక్ మరియు కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.సందర్శన సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రస్తుత సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, పథకాల సమర్థ అమలు, తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మహిళల సాధికారత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్య క్రమంలో గట్లమల్యల ప్రజాప్రతినిధులు, గ్రామ యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు. మ హాశివ రాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు ఇదే రోజు నంగునూరు మండలం గట్ల మల్యల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. గ్రామంలోని బ్రహ్మం గారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, గ్రామ ప్రజా ప్రతినిధులు వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి ఆధ్యాత్మిక శక్తిని, మనోబలాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినమని తెలిపారు. గ్రామ ప్రజలు ఐక్యంగా, సౌభ్రాతృత్వంతో జీవించాలని, పరమేశ్వరుని కృపతో ప్రతి కుటుంబం సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

కార్యక్రమాలు శాంతియుత వాతావరణంలో భక్తి పరవశంతో ముగిశాయి.



## గుండాల దేవాలయానికి

# పోటెత్తిన భక్తులు

**వెల్దండ ఫిబ్రవరి 15 (వు దయం ప్రతినిధి)**

మండల పరిధిలోని గుండాల గ్రామంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు శివ నామస్మరణతో మారు మోగింది ఉత్సవాలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు వెల్దండ ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు భక్తులకు పేది రోజులపాటు బ్రహ్మోత్సవాలలో అన్న ప్రసాద వితరణ కాంగ్రెస్ నాయకులు జక్కుల చిన్నయ్య యాదవ్ ఏర్పాటు చేశారు ఉత్సవాలలో ఎమ్మెల్యే తో పాటు నాయకులు భూపతి రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## శివపార్వతుల దివ్య ఆశీస్సులు

# జిల్లా ప్రజలందరికీ కలగాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 15 (వుదయం జిల్లా ప్రతినిధి):**





శివపార్వతుల దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ కలగాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మహదేవపూర్ మండలం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి శుభానంద దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కల్యాణవేదికపై శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని జిల్లా కలెక్టర్ దంపతులు, కలెక్టర్ తల్లిదండ్రులు భక్తులు తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ సంతోషం,ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మరియు శివపార్వతుల దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షించారు జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని సురక్షిత త్రాగునీటి సౌకర్యం సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అందరు అధికారులు సమన్వయంతో పని చేస్తూ భక్తులందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని తెలిపారు.అనంతరం త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన తెప్పోత్సవం, గోదావరి హారతి కార్యక్రమాన్ని కుటుంబసమేతంగా తిలకించారు.హంస వాహనం పై పార్వతి పరమేశ్వరుల విగ్రహాలు ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ తాసిల్దార్ రామారావు, గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి,సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వర దేవస్థానం ఈవో మహేష్, తోపాటు పలు శాఖల అధికారులు భక్తులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతరలో

# ఉచిత వైద్య శిబిరం



**మధిర ఫిబ్రవరి15 వుదయం ప్రతినిధి:**

మధిర మహా శివరాత్రి జాతర లో ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు అదే శా లు మేరకు మధిర మండలం పీహెచ్ సీ దెందుకు రు పరిధి లో జరుగుతున్నా మహా శివరాత్రి ప్రాంగణం లో పీహెచ్ సీ వైద్య లు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్ వి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వచ్చిన భక్తులు కూ చిరు వ్యాదు లుకు చికిత్స చేసి తగిన మందులు అందిస్తూ న్నారు అదే విధంగా వివిధ జబ్బులు పై పారా మెడికల్ సిబ్బంది ప్రజలు కూ సంపూర్ణ ము గా అవగాహన పరుస్తున్నారు ఈ కార్యక్రమం వైద్య లు ను పారా మెడికల్ సిబ్బంది నీ షిఫ్ట్ లు వారిగా డ్యూటీ లు వేసి సి హెచ్ ఓ వి వెంకటేశ్వర్లు మోనటరింగ్ చేస్తూ న్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ చెరుకూరి దివ్య శృతి,డాక్టర్ హెమా లత, డాక్టర్ జాహ్నవి వివధా పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు ఏర్పాట్లు చేయాలని

# అధికారులను ఆదేశించిన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**



కరీంనగర్ నగర పాలక సంస్థకు నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు తగిన ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం ఎన్నిక, ప్రమాణ స్వీకారం నేపథ్యంలో నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఆదివారం రోజు సమీక్షా సమావేశం జరిగింది. కమీషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం, మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నిక సంధర్బంగా సోమవారం రోజు వరకు పౌర సేవలను మధ్యాహ్నం వరకు నిలిపివేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత కార్యక్రమాల నేపథ్యంలో ప్రజలకు నగరపాలక సంస్థ లోకి అనుమతి లేదన్నారు. ఆస్తిపన్ను చెల్లింపు చేయాలనుకునే వారు ఆన్ లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం రోజు నగరపాలక సంస్థకు నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నిక భారీ బంధోబస్తు మధ్య కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం నగరపాలక సంస్థలో ప్రమాణ స్వీకార ప్రక్రియ ఉదయం 10:30 గంటల 12:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఉదయమే నగరపాలక సంస్థ ప్రధాన ద్వారం వద్ద నూతన సభ్యలకు పాసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆల్ఫా బెటికల్ ఆర్డర్ ప్రకారం అభ్యర్థుల ప్రమాణ స్వీకారం చేయించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం సమావేశ మందిరంలో 12:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పాలకవర్గ సభ్యులచే మేయర్, డిప్యూటీ మేయర్ ల పరోక్ష ఎన్నిక కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, నియమ నిబంధనల ప్రకారం మేయర్, డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నికను వెబ్ కాస్టింగ్, నిఘా నేత్రాల ఆధీనంలో కొనసాగుతుందని ప్రతిది రికార్డు చేయడం జరుగుతుందని తెలిపారు. పరోక్ష ఎన్నిక కు సరైన కోరం లేకుంటే కార్యక్రమాన్ని పోస్ట్ పోన్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమాలకు నగరపాలక సంస్థ అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పని చేసే ఉద్యోగ సిబ్బంది ఎవరు కార్యాలయంకు రావాలి ఎవరు రాకుడదు అనే విషయాన్ని సంబంధిత సెక్షన్ ఇంచార్జ్ లు మెసేజ్ ద్వారా తెలుపడం జరుగుతుందన్నారు. ఎవరైతే కార్యాలయంకు రావాల్సి ఉందో వారు తప్పక విధులకు హాజరు కావాలన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక మీడియా పాయింట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మీడియా పాయింట్ లో సంబంధిత కార్యక్రమాలకు సంబంధించి లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాణ స్వీకారం, పరోక్ష ఎన్నిక భారీ పోలీస్ బంధోబస్తు మధ్య కొనసాగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అధికారులు, పాల్గొన్నారు.

## వీరభద్ర ఆలయంలో

# జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి (వుదయం ప్రతి నిది )**



మాహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా జడ్జి భవానిచంద్ర భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య అభిషేక పూజలు చేశారు. అనంతరం జిల్లా జడ్జి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శివ పంతులు,ఆలయ కమిటీ అధ్యక్షుడు వెన్న చక్రేశ్వర్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకలు

**కోరుట్ల ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి)**



భీమారం మండలం రాజలింగంపేట గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామంలోని అతిపురాతనమైన శ్రీ రాజ రాజేశ్వర దేవాలయంలో అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు చుట్టు పక్కల గ్రామాల భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాదం వితరణ చేశారు

ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లగా మహిళలు మంగళహారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## భవానీ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో

# ఉచిత క్యాంప్



**జన్నారం,ఫిబ్రవరి15 (వుదయం విలేకరి)**

మహాశివరాత్రి సందర్భంగా కలమడుగు గోదావరి వద్ద జన్నారం మండల కేంద్రానికి చెందిన భవానీ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత క్యాంప్ నిర్వహించారు.గోదావరి స్నానాలకు వచ్చిన పిల్లలకు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కశ్యప్ శ్రీవాత్సవ్ ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పిల్లల కోసం ఉచిత క్యాంప్ నిర్వహించిన భవాని పిల్లల హాస్పిటల్ యజమాన్యాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, రవీందర్ ,హరీష్ రెడ్డి, నగేష్, శ్రీనివాస్, కాంద్రపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## కోదాడ చైర్మన్ పదవి పై

# వీడని ఉత్కంఠ

**కోదాడ , ఫిబ్రవరి 15(వుదయం)**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 27 వార్డులను కైవసం చేసుకుని స్పష్టమైన ఆధిక్యం సాధించినప్పటికీ, చైర్మన్ అభ్యర్థి ఎంపికపై ఇంకా స్పష్టత రాకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటివరకు చైర్మన్ అభ్యర్థిని అధికారికంగా ప్రకటించకపోవడం గమనార్హం.గెలుపొందిన కౌన్సిలర్లలో కొందరు చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకుని, తమకే అవకాశం ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. దీంతో పార్టీలో అంతర్గత సమన్వయం అవసరమైందని తెలుస్తోంది. అన్ని వర్గాల అభిప్రాయాలను సమీక్షిస్తూ, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లే దిశగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి.పార్టీ అధిష్టానం సూచనలతో తుది నిర్ణయం వెలువడే అవకాశముందని నాయకులు చెబుతున్నారు.

ఎవరు కోదాడ మున్సిపల్ చైర్మన్ పీఠం ఎక్కనున్నారో అనే ఉత్కంఠకు త్వరలోనే తెరపడనుంది.

# అంతంపేటలో సేవాలాల్ జయంతి వేడుకలు



**గట్టుప్పల్, ఫిబ్రవరి 15 ( వుదయం విలేఖరి ) :**

గట్టుప్పల్ మండలం అంతంపేట పరిధిలోని రగ్యాతండలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా మరియు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఐక్యత, సమానత్వం, ధర్మాచరణకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన బోధించిన నైతిక విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**యాదాద్రి భువనగిరి / ఫిబ్రవరి వుదయం జిల్లా ప్రతినిధి :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మోటకొండూరు మండలం చాడ గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. లోక కళ్యాణం కోసం, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ స్వామివారికి హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఈరగాని శ్రీనివాస్ గౌడ్, చాడ గ్రామ ఉపసర్పంచ్ పెలిమేలి భూమయ్య గౌడ్, మల్లం బిక్షపతి గౌడ్, సుధాగాని నరసింహ గౌడ్, సీసా రాములు గౌడ్, దూపటి శేఖర్ గౌడ్, కూరెళ్ళ యాదగిరి గౌడ్, కూరెళ్ళ మురళి గౌడ్ శివ మహేష్ గౌడ్, గుండ్లపల్లి చింటూ గౌడ్, కంకటి వెంకటేశ్వర్లు గౌడ్, వెంకట్ నరేష్ గౌడ్, కంకటి రాజగౌడ్, వీరగాని పవన్ కుమార్ గౌడ్, శివమణి గౌడ్ మరియు ఇతర భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం తాత్కాలిక రద్దు

**సిద్దిపేట, వుదయం**

సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.

ఈనెల 16వ తేదీ సోమవారం మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ల ఎంపిక కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొనాల్సి ఉండటంతో, అదే రోజు కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం జరగదని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టరేట్కు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తదుపరి తేదీపై సమాచారం తరువాత తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.



## కావలిలో ఘనంగా మహా శివరాత్రి వేడుక

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

**కావలి, ఫిబ్రవరి 15, వుదయం న్యూస్:** కావలి పాతూరు శివాలయంలో మహాశివ రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ కార్యక్రమంలోఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంచుకున్నారు. ఆలయ అర్చకులతో కలిసి అభిషేకం, అర్చనలో పాల్గొన్నరూ. శివుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు జరిగాయి. పాతూరు శివాలయంలో ఆధ్యాత్మిక వాతావరణంతో నింపబడి, భారీగా భక్తులు తరలివచ్చి శివాలయం కిక్కిరిసిన వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనిన భక్తులతో ఎమ్మెల్యే మమేకమై శివనామ స్మరణతో తన్మయం చెందారు. ఎమ్మెల్యే వెంట పలువురు నేతలు ఉన్నారు.

## దళితుల మరణంపై అన్ని చర్యలు తీసుకుంటున్నాం

### టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి



**మైదుకూరు, ఫిబ్రవరి 15, (వుదయం జిల్లా బ్యూరో)** మండల పరిధిలోని ముదుమాల, గుండాపురంలో జరిగిన దళితుల మరణం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న తరుణంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జరిగిన మరణాలపై చింతిస్తూ, బాధితులకు తెలుగు దేశం పార్టీ తరఫున న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. జరిగిన మరణాలపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని దీనికి ఎమ్మెల్యే అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని,ఇప్పటికే పలుదపాలుగా మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ తో మరియు సీఐ తో మాట్లాడారని ఆయన అన్నారు.ఈ జంట మరణాలపై బాధితులకు ఏ అనుమానాలున్నా పోలీసులకు తెలియజేయాలన్నారు.దీని వెనుక ఎంతటి వారు ఉన్నా నిష్పక్షపాతంగా కేసును విచారించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఇప్పటికే ఆదేశించారని ఆయన వివరించారు.దోషులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఇప్పటికే పలుదపాలుగా ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన వివరించారు.

## కోటి తీర్థంలోని కోటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూర్ రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి )** చేజర్ల మండలం కోటి తీర్థం గ్రామంలో వెలసి ఉన్న కోటేశ్వర స్వామిని ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనం కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి తోపాటు ఆయన కుమార్తె కైవల్య రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు మంత్రి ఆనం మండలంలోని పెరుమాళ్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి చేపట్టిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు కుమార్తె కైవల్య రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు తాళ్లూరి గిరినాయుడు, ఆత్మకూరు డిఎస్పి, సంగం సీఐ, చేజర్ల పోలీస్ సిబ్బంది ,సోమశిల ప్రాజెక్ట్ కెనాల్ డైరెక్టర్ కేశవ నాయుడు, కోటి తీర్థం శివాలయం కమిటీ చైర్మన్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు , కె.తిరప్ప నాయుడు, చేజర్ల టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహా శివరాత్రి పర్వదిన వేడుకలు

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 15, (వుదయం జిల్లా బ్యూరో)** మహాశివరాత్రి పర్వదినాన్ని ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెల్లవారు జామున 3 గంటలకు స్వామివారి సుప్రభాత సేవ, స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి విశేష కుంకుమార్చనలు, రుద్ర హోమం స్వామి అమ్మవార్ల కళ్యాణం, అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం భరతనాట్యం, స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం, కోలాటం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లింగోద్భవ సమయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్య నిర్వహణాధికారి కే.వి.రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు. అదేవిధంగా పట్టణంలోని పెన్నానది తీరాన రామేశ్వరంలో, సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైన శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం,శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలను ఆలయ ఈఓ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం 3గంటల నుండి స్వామి వారికి అభిషేక కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటలకు శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం, అనంతరం ముత్యాల తలంబ్రాలు, ప్రసాద వితరణ, రాత్రి 9 గంటలకు రామేశ్వరం పురవీధుల నందు గ్రామోత్సవం, తదుపరి 12 గంటలకు లింగోద్భవ సమయాన మహన్యాస పూర్వక అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్య నారాయణ స్వామి వారి ఆలయంలోని కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ఉదయం రుద్రాభిషేకాలు, సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల శాంతి కళ్యాణం నిర్వహించారు.

## ఐఏఎస్ భాను ప్రకాష్ రెడ్డి మాతృవియోగం

### పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటమరారెడ్డి



**కావలి(అల్లూరు), ఫిబ్రవరి 15, వుదయం న్యూస్:** కావలి నియోజకవర్గం అల్లూరికి చెందిన ఐఏఎస్ గా విధులు నిర్వహిస్తున్న భాను ప్రకాష్ రెడ్డి మాతృవియోగం చెందడంతో మాజీ శాసనసభ్యులు, వైసిపి సి.ఇ.సి సభ్యులు కాటమరారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పరామర్శించి నివాళులర్పించారు. ఆదివారం అల్లూరు మండలం ఇందుపూర్ గ్రామం కి చెందిన ఏటూరి భాను ప్రకాష్‌రెడ్డి ఐఏఎస్ బాధ్యతలు నిర్వహిస్తున్నరూ. వారి తల్లి మరణించిన విషయం తెలిసి వారి నివాసం కి వెల్లి వారి మాతృమూర్తి పార్థివ దేహానికీ పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటు కుటుంబానికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట పలువురు నేతలు ఉన్నారు.

### స్నేహితుల జ్ఞాపకార్థం

## టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయం

- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి
- విజేతలకు ట్రోఫీ అందజేసిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 15, వుదయం న్యూస్:** స్నేహితుల జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి జడ్పీ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన ఏఏబీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఉత్కంఠభరితంగా సాగిన తుది పోరులో కావలి ఎఫ్ సీసీ జట్టుపై నెల్లూరు కేసీసీ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరై విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విన్నర్, రన్నర్‌తో పాటు మూడవ, నాలుగవ స్థానాల్లో నిలిచిన జట్లకు కూడా బహుమతులు ప్రదానం చేశారు. అలాగే బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ వంటి వ్యక్తిగత ప్రతిభా పురస్కారాలను అందజేసి ఆటగాళ్లను అభినందించారు. టోర్నమెంట్ ప్రారంభం నుంచి ఫైనల్ వరకు క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ పెరుగుతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు ఎప్పుడూ తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, స్థానిక నాయకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.






## కడప కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డిని తొలగించాలి

- ఐఏఎస్ అధికారిని కమిషనర్‌గా నియమించాలి
- గాలి చంద్ర సీపీఐ జిల్లా కార్యదర్శి

**కడప, ఫిబ్రవరి 15, (వుదయం జిల్లా బ్యూరో)** 2018 గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న అభియోగాలపై హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై విచారించిన కోర్టు 26 మంది ఆర్డీవోలను, 22 మంది డిఎస్పి లను వాళ్లు ఉన్న ప్రస్తుత స్థాయి నుండి దిగువ స్థాయికి బాధ్యతలను తగ్గించి, సిట్ ఏర్పాటుచేసి విచారించాలని కోర్టు ఆదేశాలలో కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి కూడా ఒకరని, వెంటనే వారిని తొలగించి ఐఏఎస్ అధికారిని కమిషనర్ గా నియమించాలని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి 2018 గ్రూప్ వన్ ద్వారా ఆర్డీవో గా నియామకం అయిన నాటి నుండి నేటి వరకు భూమి సంబంధ ఆరోపణలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆర్డీవో గా ఉన్నప్పుడు అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కడప నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటినుండి నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన కర్నూలు ఎగ్గొట్టి అనుమతి లేని నిర్మాణాలు చేపట్టిన యాదాల పిచ్చయ్య ట్రస్టు అధికార పార్టీ నేతలతో రూపాయి కారు ఒప్పందాలు చేసుకొని పక్కా ప్రణాళికతో నోటీసులు ఇచ్చి కోర్టుకు పంపించి పన్ను బకాయిలు చెల్లింపు పై ఉపశమనం పొందేటట్లు చేసి అదే స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా వాణిజ్య సముదాయం నిర్మిస్తుంటే ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం పోలీసు స్థలంలో అనుమతి లేని నిర్మాణాలు చేపట్టి ప్రారంభానికి నోచుకోకుండా ఆగిపోయిన వాటిని ప్రారంభిస్తుంటే చోద్యం చూడటం పట్ల పలు అనుమానాలు ఉన్నాయన్నారు.

ఫిబ్రవరి 10న జరిగిన కడప నగరపాలక సంస్థ జనరల్ బాడీ సమావేశానికి ముందు కడప నగరంలో విలువైన కళాక్షేత్రం వైయస్సార్ ఆడిటోరియం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ పాత మున్సిపల్ కార్యాలయ స్థలం పి పి పి పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అమ్మకానికి పెట్టడాన్ని నిరసిస్తూ జరిగిన ఆందోళనకు కడప మేయర్ వివరణ ఇస్తూ పి పి పి విధానం అజెండాలో పెట్టే అంశం నగర పాలక సంస్థ పాలకవర్గానికి ఎలాంటి ప్రమేయం లేదని సమావేశంలో వ్యతిరేకిస్తూ ఏకాభిప్రాయ తీర్మానం చేస్తూ నగరపాలక సంస్థ కమిషనర్ పి పి పి విధానం అజెండాలో చేర్చారన్న విషయాన్ని బట్టి నగరంలో ఉన్న విలువైన ప్రభుత్వ స్థలాలను పక్కా ప్రణాళికతో అమ్మకానికి పెట్టి అధికారాన్ని పార్టీ నేతలకు కట్టబెట్టి తద్వారా వ్యక్తిగత ఆదాయాన్ని పెంచుకోవాలన్న దురుద్దేశాలు బట్టబయలయ్యాయి అన్నారు. చెత్త పన్ను వసూలు లో అక్రమాలకు పాల్పడిన వారి విషయంలో, జనరల్ బాడీ ఆమోదం లేకుండా అడ్డగోలుగా పనులు కేటాయించి కమిషన్లు దండుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. నగరంలో పెండింగ్ లో ఉన్న కోట్ల రూపాయల పన్ను బకాయిలు వసూలు చేయడంలో, మౌలిక సదుపాయాల కల్పనలో, రోడ్ల వెడల్పు, బుగ్గ వంక, నగర సుందరీకరణ పనులు పూర్తి చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు.సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి జి వేణుగోపాల్ కే.సి.బాదుల్లా యు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీకి కృషి

### పార్టీ మహిళా మోర్చా కడప జిల్లా అధ్యక్షురాలుగా ఎన్. లక్ష్మీదేవి



**కడప, ఫిబ్రవరి 15, (వుదయం జిల్లా బ్యూరో)** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా కడప జిల్లా అధ్యక్షులుగా ఎన్. లక్ష్మీదేవి అయిన నాకు బాధ్యతలు అప్పజెప్పిన బిజెపి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ కి ఎమ్మెల్యే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ఎమ్మెల్యే . ఆదినారాయణ రెడ్డి కి ఎంపీ సీఎం రమేష్ కి వంగల శశి భూషణ్ రెడ్డి కి అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా మీద నమ్మకంతో నాకు బాధ్యతలు అప్పజెప్పిన జంగిటి వెంకట్ సుబ్బారెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నేను బాధ్యతగా వ్యవహరిస్తానని, అలాగే బిజెపి పార్టీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని. కడప జిల్లాలో బిజెపి పార్టీ బలపడే దానికి మహిళల్లో చైతన్యం చేస్తానని నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మహిళా సమస్యలకు ముందుండి మహిళా సమస్యల పరిష్కారానికి నేను కృషి చేస్తానని మన స్ఫూర్తిగా తెలియజేస్తున్నాను అని అన్నారు.


## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

**నెల్లూరు (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 15వ తేదీ:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఆలయానికి పూల అలంకరణ చేపట్టిన మాలేపాటి కుటుంబం



**కావలి(దగదర్తి), ఫిబ్రవరి 15, వుదయం న్యూస్:** ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దగదర్తి గ్రామ మల్లయ్య స్వామి ఆలయానికి మాలేపాటి కుటుంబ సభ్యులు అద్భుతంగా పూల అలంకరణ కార్యక్రమం చేపట్టారు. దివంగత నేత మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పూల అలంకారం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు ఆదేశానుసారం దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల సునీల్ నేతృత్వంలో ఆలయానికి పూల అలంకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల సునీల్ మాట్లాడుతూ, ఈ ఆలయ అలంకార కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు ఆనందంగా ఉందని, మాలేపాటి సుబ్బానాయుడు నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాలేపాటి అభిమానులు, స్థానికులు ఉన్నారు.



## ముున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి



**సూర్యాపేట జిల్లా వుదయం ప్రతినిధి (ఫిబ్రవరి 15):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తేదీ. 16.02.2026 న నూతనంగా ఎన్నిక కాబడిన పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ,ఛైర్పర్సన్ , వైస్ ఛైర్పర్సన్ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింద ని ఎన్నిక నిర్వహణ అధికారి ఆర్. వేణుమాధవ్ రావు, జిల్లా సహాయ ఎన్నికల అధికారి , మున్సిపల్ కమీషనర్ సి. ఎచ్. హన్మంత రెడ్డిలు ఆదివారం తెలిపారు.ప్రమాణోత్సవ ప్రాంగనాన్ని వారు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలోభాగంగాఉ.గ. 11.00లకు ఎన్నిక కాబడిన సభ్యుల చే ప్రమాణ స్వీకారం. అనంతరం మ.గ.12.30 ని"లకు ఛైర్పర్సన్ ,వైస్-ఛైర్పర్సన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## మున్సిపాలిటీల విప్‌లు నియామకం



**ఖమ్మం వుదయం బ్యూరో 15:** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ విప్ గా జిల్లా కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ విప్ గా కోనా ధనికుమార్,వైరా మున్సిపాలిటీ విప్ గా వైరా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కల్లూరు మున్సిపాలిటీ విప్ గా జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి ,సత్తుపల్లి మున్సిపాలిటీ విప్ గా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి గార్లను నియమించారు.అందరు కూడా విప్ లు జారీ చేసిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకో వలసినదిగా కోరారు ,అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించిన నాయకులకు,కార్యకర్తలకు, ఓటరు మహాశయులకు ధన్యవాదాలు,మహాశివరాత్రి శుభాకాంక్షలు మంత్రి తెలిపారు.



## కడపలో రెడ్ బుక్ రాజ్యాంగం కాదు.. అంబేద్కర్ రాజ్యాంగం కావాలి

### న్యాయ పోరాట' రిలే దీక్షల ముగింపు సభలో మేయర్ పాకా సురేష్

**కడప, ఫిబ్రవరి 15, (వుదయం జిల్లా బ్యూరో)** కడప నగరంలో జరిగిన ఇల్లు కూల్చివేత, అర్ధరాత్రి దౌర్జన్యకాండ, అక్రమ కబ్జాలు – ఇవన్నీ రెడ్ బుక్ రాజ్యాంగం అనే అనధికార, ప్రజాస్వామ్య విరుద్ధ ఆలోచనల ప్రభావమేనని కడప మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పాకా సురేష్ తీవ్రంగా విమర్శించారు. ఎర్రముక్కపల్లి–కందిపాలెం ఇల్లు కూల్చివేత ఘటన స్థలంలో 9 రోజుల పాటు నిర్వహించిన "రాజ్యాంగ పరిరక్షణ – న్యాయ పోరాట రిలే దీక్షా శిబిరం"దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపచేశారు.ఈ సందర్భంగా జరిగిన దీక్షల ముగింపు సభలో పాకా సురేష్ మాట్లాడారు. సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ అధ్యక్షతన జరిగిన దీక్షల ముగింపు సభ కార్యక్రమంలో మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంగటి మనోహర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఎస్సీ ఎస్టీ మానవ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర నాయకులు జె.వి . రమణ, మాజీ షాప్ డైరెక్టర్ దుద్యాల జయచంద్ర, బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, ఏఐసీసీ రాష్ట్ర సమన్వయకర్త ఎస్.ఏ .సత్తార్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర నాయకులు బి. నారాయణ రెడ్డి, యునైటెడ్ ముస్లిం పోరం రాష్ట్ర అధ్యక్షులు కె. అశ్రఫ్ అలీఖాన్, పరిశ్రమల శాఖ జిల్లా మాజీ అధికారి జి . గోపాల్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు చీమలపెంట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు ముత్తుకూరు సుబ్బారాయుడు, కె. బాబు, మాజీ కార్పొరేటర్ హరినారాయణ, లోక్ సత్తా ఉద్యమ సంస్థ జిల్లా నాయకులు దేవర శ్రీకృష్ణ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి (సీఆర్పీసీ ) జాతీయ సమన్వయకర్త షేక్ అమీన్ పీరా, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం . ఓబులేసు యాదవ్, సిపిఐ నగర మహిళా నాయకురాలు శ్రీమతి వద్ద భాగ్యలక్ష్మి , ఎం. మల్లికార్జున, బీసీ మహాసభ రాయలసీమ కన్వీనర్ షిండే భాస్కర్, వైస్సార్సీపీ నేతలు సిహెచ్ . వినోద్ కుమార్, బుసిపాటి శాంసన్, ఎన్ ఎస్ యు ఐ మామిల్లా బాబు, బేడబుడగ హక్కుల పరిరక్షణ సమితి ( బి హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు పస్తం అంజీ, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ (జేసీఐపీ ) జిల్లా అధ్యక్షులు నూకల పెంచలయ్య, ఎస్సీ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు దివాకర్, దళిత ప్రముఖులు కానుగల సుబ్బరామయ్య, మాజీ కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప, న్యాయవాది తీట్ల గంగులయ్య, న్యాయవాది అల్లూరి జోజప్ప, ప్రముఖ బీసీ నాయకులు కల్యా సుధాకర్, వైస్సార్సీపీ అధినేత బుసిపాటి కిషోర్ కుమార్, ఎస్సీ, ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు మేకల శివార్జున, పగడపుల మల్లికార్జున తో పాటు బాధితులు సట్టి భాస్కర్, న్యాయవాది సట్టి భారవి తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు సట్టి లక్ష్మీపతి,సట్టి వనజ, సత్యనారాయణ గాంధీ, సట్టి మాధవి,సట్టి విద్యారణ్య, సట్టి నితీష్ కుమార్, సట్టి మనీష్ సింహా,వద్దే గాయత్రి లు తొమ్మిదవ రోజు దీక్షల్లో కూర్చున్నారు.




## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

- గొంతులో పొడిచిన చంపిన హంతకుడు
- మరణాయుధం స్వాధీనం
- వివరాలు వెల్లడించిన పోలీసులు

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 15, (వుదయం జిల్లా బ్యూరో)** ప్రొద్దుటూరు నాగులకట్ట వీధిలో ఈనెల 13వ తేదీ రాత్రి జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసి, అతని నుండి మరణాయుధం స్వాధీనం చేసుకున్నామని వన్ టౌన్ సిఐ కొండారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆయన ఈ విషయమై మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ఎన్జీవో కాలనీకి చెందిన గువ్వల సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు (33) అనే వ్యక్తి కార్పెంటర్ మరియు డ్రైవర్ గా జీవించే వాడని, ప్రొద్దుటూరు కు నాగులకట్ట వీధికి చెందిన కూరాకు వినయ్ తో మృతుడు ఐదు రోజుల క్రితం కలిసి మద్యం సేవించే సమయంలో జరిగిన గొడవలో మృతుడు నిందితుడిని కొట్టిన విషయంపై పగ పెంచుకుని 13వ తేదీ సుబ్బును వినయ్ కత్తితో గొంతు భాగంలో పొడిచి హత్య చేసినట్లు మృతుని భార్య అయిన గువ్వల రమా అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా ఆదివారం జమ్మలమడుగు రోడ్డు, బొల్లవరం బస్ షెల్టర్ వద్ద వన్ టౌన్ సిఐ కొండా రెడ్డి, త్రీ టౌన్ ఎస్సై సంజీవ రెడ్డి సిబ్బంది తో కలిసి అరెస్ట్ చేశారని వివరించారు. అరెస్టు సమయం లో అతని వద్ద నుండి మృతుడు అయిన గువ్వల సుబ్రహ్మణ్యం ను చంపడానికి ఉపయోగించిన కత్తిని స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో త్రీ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తుమ్మలపల్లిలో మహాశివరాత్రి వైభవం

### మాజీ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ప్రత్యేక పూజలు



**చండూరు, ఫిబ్రవరి 15 ( వుదయం విలేఖరి):** చండూర్ మండలం తుమ్మలపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజామున నుంచే ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం శివనామ స్మరణతో మార్మోగింది.ఈ సందర్భంగా చండూర్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మరియు మాజీ ఎంపీపీ తోకల చంద్రకళ వెంకన్న ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో కలిసి హరహర మహాదేవ శంకర నినాదాలతో శివారాధనలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ఉండి ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కసాలలో గ్రంథాలయ నిర్మాణానికి శ్రీకారం



**చండూరు, ఫిబ్రవరి 15( వుదయం విలేఖరి)** చండూరు మండలం కసాల గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయ నిర్మాణ ఏర్పాటుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యp అతిథులుగా ఈఎల్‌వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్, డైరెక్టర్ అశోక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ యువతకు మొదటగా విద్య అవసరమని, విద్య తర్వాతనే ఏదైనా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్య ఉన్నవారే తమ కాళ్ల మీద తాము నిలబడగలరని ఆయన అన్నారు.గ్రంథాలయ ఏర్పాటుకు గ్రామానికి చెందిన గంట వెంకటేశ్వర్లు తన తల్లిదండ్రుల పేర్లపై రెండు గుంటల స్థలాన్ని దానంగా ఇచ్చినట్లు తెలిపారు. గ్రంథాలయ నిర్మాణ ఖర్చును తాను భరించడంతో పాటు గ్రామస్తులు కూడా కొంత మొత్తాన్ని జమ చేసి సహకరించాలని భాస్కర్ సూచించారు. శివాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ స్వాములను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంజిరెడ్డి,చంద్రయ్య, సత్తయ్య భాస్కర్, కావలి యాదయ్య, కోటయ్యగూడెం పడమటితాళ్ళ సర్పంచ్ గాలెంక రాంబాబు ,పాటల వెంకన్న,కట్ట మణిపాల్ , యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.